నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES





కరీంనగర్, చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

# బీఆర్ఎస్‌దే విజయం



జమ్మికుంట: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి




..మధ్యపేజీలో

## మనం ప్రజలతో ఉన్నాం.. ప్రజలు మనతో ఉన్నరు

- 30న ఆ బాటలోనే నడుస్తరు
- ఎవరూ డౌట్ పడాల్సిన అవసరం లేదు
- మసీదులు తవ్వడమే రాజకీయమా..?
- ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయద్దు
- స్వార్థపరులు మత చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నరు.. జాగ్రత్త
- తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్సే
- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే
- ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్
- కండ్ల ముందు అభివృద్ధిని చూడండి.. మన అభ్యర్థులను గెలిపించండి
- అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్
- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

'ఇప్పటికి సగం తెలంగాణలో నా పర్యటన పూర్తయింది. ఎక్కడికెళ్లినా అద్భుత స్పందన కనిపిస్తున్నది. ఎవరు ఏమన్నా.. ఎంత మొత్తుకున్నా.. కచ్చితంగా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. అందులో మనకు ఏ డౌట్ అవసరం లేదు. మనం ప్రజలతో ఉన్నం.. ప్రజలు మనతో ఉన్నరు. 30 తారీఖున వాస్తవమేంటో చూపెడుతరు' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, తన ప్రసంగంతో ప్రజలను చైతన్యం చేశారు. బీఆర్ఎస్ గెలుపు పక్కా అని స్పష్టం చేసిన అధినేత, యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూనే బీజేపీని తూర్పారబట్టారు. ఉమ్మడి జిల్లాకు ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎన్నికల వేళ ఆగమైతే కష్టాలు కొనితెచ్చుకున్నట్టే అవుతుందని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులైన గంగుల కమలాకర్, సుంకె రవిశంకర్, పాడి కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

- కరీంనగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



అంతర్గాం: పెద్దలింగాపూర్‌లో కోరుకంటి చందర్‌కు బొట్టు పెడుతున్న మహిళ

## ఆగం చేసిన కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- వెలుగులు నింపిన బీఆర్ఎస్‌ను ఆదరించండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- లింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం

.. 12లో

## మళ్లీ మనదే అధికారం

.. 12లో

- పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- బీఆర్ఎస్ పాలనలోనే మైనార్టీలకు న్యాయం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అంతా మోసం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



కాల్వశ్రీరాంపూర్: పెద్దంపేటలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



కమాన్‌పూర్: పార్టీలో చేరిన నాయకులతో బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు

## అభివృద్ధిని చూడండి.. అభ్యర్థిని చూడండి

- ప్రజలు ఆలోచించండి
- మంచి చేసిన వారిని ఆదరించండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- గులాబీ పార్టీలోకి యువకులు, కాంగ్రెస్ నేతల చేరిక

.. 12లో